

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ
USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 72 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | శనివారం 23 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

బాబు గుడ్ న్యూస్!

అనుభవజ్ఞులతో ముందుకు వెళ్లాలని బాబు ఆలోచన

- కొత్త మంత్రుల పనితీరుపై టీడీపీలో అసంతృప్తి
- వైసీపీ విమర్శలకు ధీటైన కౌంటర్ లేకపోవడం
- జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య వర్గ పోరు
- అనుభవం లేక ఇంచార్జ్ బాధ్యతల్లో ఇబ్బందులు
- సీనియర్ నేతలకు మళ్లీ ప్రాధాన్యం పెరుగుతోంది
- మంత్రి వర్గ విస్తరణపై పార్టీలో ఆసక్తి

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతలకు కొదవ లేదు. వారు ఎంతో అనుభవం పాలనా పరంగానూ రాజకీయంగానూ కలిగిన వారు. దశాబ్దాలుగా అన్ని విధాలుగా నలిగిన వారు. టీడీపీ ప్రభుత్వం అంటేనే ఠక్కున గుర్తుకు వచ్చే మంత్రుల పేర్లు చాలా ఉన్నాయి. కానీ విచిత్రంగా 2024 లో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో అన్నీ కొత్త ముఖాలే కనిపించాయి. ఒక విధంగా యువతకు అవకాశాలు ఇవ్వాలని పార్టీ ప్రయోగం చేసింది. అయితే రెండేళ్ళ పాలన తరువాత చూస్తే ఆశించిన ఫలితాలు అయితే రావడం లేదని గ్రహించారు అని అంటున్నారు. చాలా మంది తొలిసారి గెలిచినా కూడా జాక్ పాట్ తగిలి మంత్రులు అయిపోయారు. కానీ వారు శాఖల మీద పట్టు సాధించే ప్రయత్నంలోనే ఇంకా ఉన్నారు అన్న ప్రచారం ఉంది.

దూకుడు లేదని : ఇక చూస్తే విపక్ష వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితం అయినా కూడా

రాజ్యసభ బాటలో ఎస్సీలు

- ఏపీలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
- ఒక స్థానం బీజేపీకి ఖాయం అన్న ప్రచారం....
- మరో సీటు జనసేనకు దక్కే అవకాశం.....
- మిగిలిన ఒక్క స్థానానికి తీవ్ర పోటీ
- బీసీలకు అవకాశం ఇవ్వాలం–టూ డిమాండ్....
- ఎస్సీలకు ప్రాధాన్యం ఇవ్వాలని నేతల వాదన.....
- వర్ల రామయ్య చంద్రబాబును కలిసి విజ్ఞప్తి.....
- మాజీ మంత్రి కేఎస్ జవహర్ కూడా రేసులో ముందంజ

జాతీయం, ఉష శ్రీ

దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 24 రాజ్యసభ స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఏపీలో నూ నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఇద్దరు కీలక ఎస్సీ నాయకులు రాజ్యసభ రేసులో ముందున్నట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా నాలుగు స్థానాలు ఏపీ నుంచి భర్తీ అవుతుండడంతో ఆశావాహుల ప్రయత్నాలు ముమ్మం చేశారు. వీటిలో ఒకటి ఆల్రెడీ కన్ఫర్మ్ అయిందన్న వాదన ఉండగా.. మూడు స్థానాలలోనూ ఒకటి బీజేపీకి, ఒకటి జనసేనకు ఇవ్వడం కూడా ఖాయమని ప్రచారం జరుగుతోంది. ఇక, మిగిలేది.. ఒకే ఒక్కస్థానం. కానీ, ఈ ఒక్క స్థానానికి పదుల సంఖ్యలో నాయకులు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో నాయకుల పరంగా పోటీ ఎలా ఉన్నా.. సామాజికవర్గాల పరంగా చూస్తే కూడా.. అంతే పోటీ నెలకొంది. బీసీలకు ఇవ్వాలని.. బీసీలను బలోపేతం చేయాలని ఆ వర్గం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు.. ఎస్సీలు కూడా ఇదే వాదన వినిపిస్తున్నారు. రాజ్యసభకు ఇప్పటి వరకు ఎస్సీలను పంపించలేదని కొందరు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తమకు ఛాన్స్ ఇవ్వాలని ఆ వర్గం నాయకులు కోరుతున్నారు. వీరిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు కీలక నాయకులు చంద్రబాబును స్వయంగా కలిసి..తమ వాదనను వినిపించారు. వీరిలో గతంలో రాజ్యసభకు పోటీ చేసి పరాజయం పాలైన వర్ల రామయ్య కీలకంగా ఉన్నారు. వైసీపీ హయాంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో వర్ల పోటీ చేశారు.

నారా లోకేష్ వర్సెస్ షర్మిల

- నియోజకవర్గాల పునర్విభజనపై లోకేష్ గందరగోళం సృష్టిస్తున్నారని షర్మిల విమర్శ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించవద్దని కాంగ్రెస్ వాదన
- సీట్లు పెంచడం కాదు, పార్లమెంటులో సాపేక్ష ప్రాతినిధ్యమే కీలకమని స్పష్టీకరణ
- దక్షిణాది ప్రయోజనాలపై బీజేపీ స్పష్టమైన రాజ్యాంగ హామీ ఇవ్వలేదని ఆరోపణ
- సమాఖ్య స్ఫూర్తిని వదిలి టీడీపీ ఇప్పుడు బీజేపీని సమర్థిస్తోందని విమర్శ

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసి, మెరుగైన మానవాభివృద్ధి సూచికలను సాధించిన దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించకూడదన్నదే

మోదీ సుదీర్ఘ మీటింగ్

- నాలుగున్నర గంటలు జరిగిన భేటీ
- తొమ్మిది మంత్రిత్వ శాఖల నివేదికల సమర్పణ
- 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'ఈజ్ ఆఫ్ లివింగ్'పై చర్చించినట్లు ప్రధాని మోదీ వెల్లడి
- ఐదు దేశాల పర్యటన వివరాలను పంచుకున్న జైశంకర్
- పశ్చిమాసియా సంక్షోభం వల్ల ప్రజలకు ఇబ్బందులు రాకూడదని ప్రధాని దిశానిర్దేశం

జాతీయం, ఉష శ్రీ

'వికసిత్ భారత్ 2047' కేవలం ఒక నినాదం కాదని ప్రధాని మోదీ తెలిపారు. దీన్ని ఒక బాధ్యతగా, బలమైన నిశ్చయంగా భావించాలని మంత్రులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కేంద్ర మంత్రిమండలితో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు ఈ భేటీ సాగింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వానికి ఇది ఒక

నాన్న ఉత్తరం రాశారు

మా తాత కల కన్నారు అంటే నమ్మేవాళ్ళు ఎవరూ లేరు బ్రదర్

- రూ.3,000 కోట్ల ఎస్ఏఈఎల్ సోలార్ ప్రాజెక్టు ప్రారంభం
- జమ్మలమడుగులో 11 నెలల్లోనే మెగా ప్రాజెక్టు పూర్తి
- పెట్టుబడులకు బ్రాండ్ సీబీఎన్ ప్రధాన కారణం: లోకేష్
- 80 శాతం స్థానికులకు ఉపాధి కల్పించిన ఎస్ఏఈఎల్

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఒక ప్రాజెక్టు ప్రారంభమవ్వడమంటే కేవలం రిబ్బన్ కటింగ్ కాదని, అది దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణల కలయిక అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3,000 కోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ (గ్రూజులు) వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ, "మా నాన్న ఉత్తరం రాశారు, మా తాత కల కన్నారు, నేను ఆత్మలతో మాట్లాడాను అంటే ఇప్పుడు నమ్మేవాళ్ళు ఎవరూ లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్ అయితే... మీ బ్రాండ్ గొడ్డలి" అంటూ పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు

రికార్డు సమయంలో ఎస్ఏఈఎల్ ప్రాజెక్టు పూర్తి కావడం స్థానిక రైతుల, జమ్మలమడుగు యువత విజయమని లోకేష్ ప్రశంసించారు. "మీ సహకారం వల్లనే ఈ భారీ ప్రాజెక్టు కేవలం 11 నెలల్లో పూర్తయింది. ఈరోజు రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఇక్కడ మెగా సోలార్ పార్క్, అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో--ఎన్టీపీసీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులతో పాటు ఇప్పుడు ఎస్ఏఈఎల్ ను కూడా తీసుకువచ్చింది మనమే. కంపెనీలు తేవాలన్నా,

మిగతా 2 పే...

దర్శన్ వెనుక రాజకీయ కుట్ర

- అభినయ్ దర్శన్ వ్యవహారంపై లోతైన పోలీసు దర్యాప్తు....
- ఘటన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందన్న అనిత
- గిరిజనులను మోసం చేశారని అభినయ్‌పై ఆరోపణలు...
- అభినయ్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణకు సిద్ధం

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

క్రైస్తవ మత ప్రచారకుడు అభినయ్ దర్శన్ వ్యవహారంపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. అభినయ్ దర్శన్ వ్యవహారం వెనుక పెద్ద రాజకీయ కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ, దీనిపై పోలీసులు ఇప్పటికే లోతైన విచారణ జరుపుతున్నారని ఆమె

బాబు గుడ్ న్యూస్ !



రాజకీయంగా కూటమిని ఇరకాటంలో పెడుతోంది. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు మీడియా ముఖ్యంగా ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నారు. దాంతో పాటుగా ప్రతీ అంశం మీద కూటమి ప్రభుత్వానికి ముడి పెడుతూ ఇరకాటంలో పెడుతున్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు కారణం అన్నది తెలిసిందే. ప్రపంచం మొత్తం మీద ఇంధన ధరలు పెరిగాయి. కానీ ఒక్క ఏపీలోనే పెంచినట్లుగా వైసీపీ నిరసనలు చేసి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీని మీద ప్రభుత్వం నుంచి సరైన కౌంటర్లు పడలేదన్న చర్చ ఉంది. ఇదొక్కటే కాదు ఆర్టీసీ బస్సులు తీసేస్తారు అని కార్మికులను బయట పడేస్తారు అని ఉచిత బస్సు పథకానికి మంగళం పాడేస్తారు అని ప్రత్యర్థి పార్టీ విమర్శలు చేస్తోంది. దానికి ధీటైన జవాబు అయితే కరవు అవుతోంది అని అంటున్నారు. ఇలా అనేక అంశాల మీద మంత్రుల స్థాయిలో విపక్షాన్ని కట్టడి చేయలేకపోతున్నారు అని అంటున్నారు.

కూటమిలో పెద్ద పోరు : ఇక ప్రతీ జిల్లాలో అలాగే నియోజకవర్గాల స్థాయిలో కూటమి పార్టీల మధ్య వర్గ పోరు సాగుతోంది. అది పీక్స్ కి చేరుతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. కొత్త వారు అయినా అనేక మంది మంత్రులకు జిల్లాల ఇంచార్జిల బాధ్యతలు అప్పగించారు. వారు ఆయా జిల్లాలలో కూటమి పార్టీలను ఒక్కటిగా చేయడంతో పాటు వర్గ పోరుకు ఫుల్ స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఉంది. కానీ అలా జరగడం లేదని అంటున్నారు. అనుభవం లేకపోవడం వల్ల అలాగే కొంతమంది ఒక వర్గానికే అనుకూలంగా వ్యవహరించడం వల్ల మరి కొందరు అయితే పట్టించుకోకపోవడం వల్ల జిల్లాలలో కూటమి ఐక్యత అయితే దెబ్బ తింటోంది అని అంటున్నారు. ఇది రాజకీయంగా ఇబ్బందులను తెచ్చి పెట్టేలా ఉందని అంటున్నారు.

సీనియర్లతోనే ముందుకు : ఈ నేపథ్యంలో అన్ని విధాలుగా అనుభవం కలిగిన సీనియర్ నేతలతోనే ముందుకు సాగాలని టీడీపీ పెద్దలు నిర్ణయించారని అంటున్నారు. సీనియర్లకు అన్ని విషయాల మీద అవగాహన ఉంటుందని వారికి జిల్లాల బాధ్యతలు అప్పగించినా సక్రమంగా చేసుకుని రాగలరు అన్నది కూడా ఉందని అంటున్నారు. మరో వైపు చూస్తే సీనియర్ నేతలు లేని కొరత కూడా కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది అని అంటున్నారు. దాంతో మంత్రి వర్గ విస్తరణ ఎపుడు జరిపినా ఈసారి సీనియర్లకు పెద్ద పీట వేయడం ఖాయమని అంటున్నారు. దాంతో సీనియర్లలో ఉత్సాహం కట్టలు తెంచుకుంటోంది. గోల్డెన్ డేస్ తనకు తిరిగి రానున్నాయని బాబు తనకు గుడ్ న్యూస్ చెబుతారు అని వారంతా ఫుల్ జోష్ లో ఉన్నారు అని అంటున్నారు.

రాజ్యసభ బాటలో ఎస్సీలు

కానీ, సంఖ్యా బలం లేక పోవడంతో ఆయన పరాజయం పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన ఆశ పెట్టుకున్నారన్నది వాస్తవం. దీంతో తనకు ఇప్పటికైనా ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు.ఇక, మరో కీలక నాయకుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్. ఈయన కూడా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడే. దీంతో ఆయన కూడా.. కోరుతున్నారు. గత ఎన్నికల్లో టికెట్ వదులుకున్న ఈయన.. తిరువూరులో కొలిక పూడి శ్రీనివాస్‌కు.. సహకారం అందించారు. పైగా.. పార్టీని గెలిపించేందుకు.. పార్టీ అధినేత చెప్పింది చేశారు. ఆ తర్వాత నామినేటెడ్ పదవి వచ్చినా ఇప్పుడు రాజ్యసభ ఆశిస్తున్నారు. దీంతో తన విధేయతకు వీరతాడు వేయాలని ఆయన కోరుకుంటున్నారు. నిజానికి ఇద్దరూ అర్హులే. కానీ, ఉన్న పోటీని దృష్టిలో పెట్టుకుంటే..చంద్రబాబు ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఏమేరకు.. అవకాశం ఇస్తారన్నది చూడాలి.

దర్శన్ వెనుక రాజకీయ కుట్ర

వెల్లడించారు. రాజకీయ కుట్ర కోణం లేకపోతే కడప జిల్లాకు చెందిన అభినయ్ దర్శన్... అంతదూరంలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. అమాయకపు గిరిజనులను నమ్మించి ఆయన పాస్టర్ అవతారం ఎత్తారని ఆమె ఆరోపించారు. అక్కడ ఆయనపై ఎలాంటి దాడి జరగకపోయినా, జరిగినట్లుగా చిత్రీకరించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈ డ్రామా వెనుక ఎవరెవరు ఉన్నారనేది పోలీసుల దర్యాప్తులో త్వరలోనే పూర్తిగా బయటపడుతుందని ఆమె స్పష్టం చేశారు. అభినయ్ దర్శన్‌పై గతంలోనే పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని, సమాజంలో వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన నిరంతరం ప్రయత్నిస్తున్నారని హోం మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని ఎలాగైనా అప్రతిష్ఠ పాలుచేయాలనే దురుద్దేశంతోనే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారా అనే యాంగిల్‌లో కూడా విచారణ సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఇటువంటి నాటకాలు, కుట్రలు అస్సలు చెల్లవని, ఇలాంటి ఆలోచనలు ఇంకెవరికైనా ఉంటే తక్షణమే మానుకోవాలని ఆమె హితవు పలికారు. చట్టాన్ని అతిక్రమించి సమాజంలో అలజడులు సృష్టించాలని చూస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు అభినయ్ దర్శన్‌ను త్వరలోనే పోలీస్ కస్టడీలోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారిస్తామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

నాన్న ఉత్తరం రాశారు

ఉద్యోగాలు కల్పించాలన్నా అది బ్రాండ్ సీబీఎన్‌కే సాధ్యం" అని లోకేష్ అన్నారు.

విజయానికి మూడు సూత్రాలు: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన విజయవంతం కావడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది -- బ్రాండ్ సీబీఎన్. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకత్వం ఉండటంతో పెట్టుబడిదారులు ఏపీ వైపు చూస్తున్నారు. రెండవది -- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. వేగంగా నిర్ణయాలు తీసుకుని, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం మా విధానం. ఈ ప్రాజెక్టే దానికి నిదర్శనం. మూడవది -- డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం: ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తున్నామని లోకేష్ తెలిపారు. "ఆధునిక ఆర్థిక వ్యవస్థకు ఆవిష్కరణలే కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్‌లను నిర్మిస్తున్నాయి" అని ఆయన వివరించారు.

ఎస్ఏఈఎల్ తో తొలి పరిచయం: ఎస్ఏఈఎల్ సంస్థతో తన తొలి పరిచయాన్ని లోకేష్ గుర్తుచేసుకున్నారు. "ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సమావేశంలో ఎస్ఏఈఎల్ నాయకత్వాన్ని కలిశాను. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులపై వారికున్న ఉత్సాహం, దీర్ఘకాలిక ప్రణాళిక నన్ను ఆకర్షించింది. వారి తపనను నేను వెంటనే గ్రహించగలిగాను" అని ఆయన నాటి సంఘటనను వివరించారు.

స్థానిక సమాజంతో మమేకం: పంజాబ్ కేంద్రంగా పనిచేసే ఒక కంపెనీ ఏపీలో విజయవంతం కాగలదా అనే సందేహం మొదట కలిగిందని, కానీ ఎస్ఏఈఎల్ బృందం క్షేత్రస్థాయిలో స్థానిక సమాజంతో మమేకమై పనిచేయడం చూశాక ఆ సందేహం తొలగిపోయిందని లోకేష్ అన్నారు. "వారు రైతులు, గ్రామస్థులు, అధికారులు, కార్మికులతో కలిసికట్టుగా పనిచేసి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టు విజయానికి కారణం," అని ఆయన ప్రశంసించారు.

రికార్డు వేగంతో ప్రాజెక్టు పూర్తి: SAEL సంస్థ రూ.3,000 కోట్ల పెట్టుబడితో, 2,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు భారీ 300 మెగావాట్ల ప్రాజెక్టులను కేవలం 11 నెలల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించిందని లోకేష్ తెలిపారు. పంజాబ్, రాజస్థాన్‌లోని ఎస్ఏఈఎల్ సొంత ప్లాంట్లలో తయారైన 12 లక్షలకు పైగా అత్యాధునిక సోలార్ మాడ్యూళ్లను ఈ ప్రాజెక్టులో వినియోగించారు.

పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఎగుమతి: ఈ ఒక్క ప్రాజెక్టుతోనే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 ఏళ్ల ఒప్పందం ప్రకారం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జాతీయ గ్రిడ్‌కు సరఫరా చేస్తారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, దేశానికి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి ఏపీ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉంది," అని లోకేష్ స్పష్టం చేశారు. ఎస్ఏఈఎల్ బృందాన్ని ఉద్దేశించి "తుస్సీ కమాల్ కర్ దిట్టా... చక్ దే ఫట్టే!" అంటూ పంజాబీలో అభినందించారు.

ఉపాధి, భవిష్యత్ భరోసా: ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే 1,000 మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించిందని, వీరిలో 80 శాతం స్థానికులేనని లోకేష్ చెప్పారు. 760 మంది రైతులకు దీర్ఘకాలిక లీజు ఒప్పందాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. వ్యవసాయ వ్యర్థాల నుంచి కూడా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను ఎస్ఏఈఎల్ చేపడుతోందని, దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఎస్ఏఈఎల్ సంస్థకు ఎలాంటి మద్దతు కావాలన్నా తాను ఒక వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్ఏఈఎల్ కో-ఫౌండర్ సుఖ్ భీర్ సింగ్, సీఈవో లక్షిత్ ఆవ్లా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ ఇంఛార్జ్ భూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ వర్సెస్ షర్మిల

తమ పార్టీ స్పష్టమైన వైఖరి అని ఆమె పునరుద్ఘాటించారు. కేవలం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు రక్షణ లభించదని, పార్లమెంటులో వాటి సాపేక్ష ప్రాతినిధ్యం, రాజకీయ పలుకుబడి తగ్గకుండా చూడటమే అసలైన సవాల్ అని ఆమె అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత పి.చిదంబరం ట్వీట్ కు బదులిస్తూ నారా లోకేష్ చేసిన పోస్ట్ పై షర్మిల ఈ విధంగా స్పందించారు. ఈ అంశంపై శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "దక్షిణాది రాష్ట్రాల గొంతుకను తగ్గించే ఎలాంటి పునర్విభజన ప్రక్రియనైనా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. దీనిపై తిరుగులేని రాజ్యాంగ హామీ ఉండాలని మేం డిమాండ్ చేశాం. ఆర్టికల్ 81 ప్రకారం చూస్తే, ఆంధ్రప్రదేశ్‌కు సంఖ్యాపరంగా సీట్లు పెరిగినా, అధిక జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య బలం, నిర్ణయాధికారం తగ్గిపోయే ప్రమాదం ఉంది," అని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ సమస్యకు ప్రత్యామ్నాయాలను అన్వేషించడంలో విఫలమైందని ఆమె ఆరోపించారు. "రాజ్యాంగ నిపుణులు సూచించినట్లుగా స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు మరిన్ని ఆర్థిక, పరిపాలనా అధికారాలు ఇవ్వడం, వికేంద్రీకరణను ప్రోత్సహించడం వంటి మార్గాలను కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు. కేవలం లోక్‌సభ సీట్లను పెంచడమే ఏకైక పరిష్కారంగా చూపింది," అని ఆమె పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల రోజుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, ఇప్పటికే జాతీయ చర్చల్లో దక్షిణాది రాష్ట్రాల వాణిని అణచివేస్తున్నారని షర్మిల విమర్శించారు. "సమాఖ్య సమతౌల్యాన్ని, పార్లమెంటరీ పనితీరును కాపాడకుండా సభను విస్తరిస్తే, వ్యక్తిగత ప్రాతినిధ్యం, అర్థవంతమైన చర్చ మరింత బలహీనపడతాయి. దక్షిణాది రాజకీయ ప్రాబల్యాన్ని శాశ్వతంగా కాపాడతామని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ఎప్పుడూ స్పష్టమైన రాజ్యాంగ హామీ ఇవ్వలేదు. ఒకప్పుడు సమాఖ్య స్ఫూర్తి కోసం, దక్షిణాది ప్రయోజనాల కోసం పోరాడిన టీడీపీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు, దక్షిణాదికి ఎలాంటి రక్షణలు కోరకుండా బీజేపీ అస్పష్ట వైఖరిని సమర్థించడం విడ్డూరంగా ఉంది," అని ఆమె అన్నారు. సమాఖ్య సమతౌల్యాన్ని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని, సహకార సమాఖ్య స్ఫూర్తిని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మెరుగైన పాలన అందించిన రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించే వ్యవస్థగా భారత ప్రజాస్వామ్యం మారకూడదని షర్మిల స్పష్టం చేశారు. ఈ మేరకు నారా లోకేష్ చేసిన ఓ ట్వీట్ ను ఆమె రీపోస్ట్ చేశారు.

నారా లోకేష్ ఏమన్నారంటే..!: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ఏపీ మంత్రి నారా లోకేష్, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత చిదంబరంను లక్ష్యంగా చేసుకుని పలు కీలక ప్రశ్నలు సంధించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం 1971 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ సీట్ల కేటాయింపు జరిగిందని, ఆ నిబంధన 2026 తర్వాత జరిగే తొలి జనాభా గణనతో ముగియనుందని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిదంబరంను ఉద్దేశించి లోకేష్ ట్వీట్ చేశారు. "డియర్ సర్... భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం, లోక్‌సభలో రాష్ట్రాల సీట్ల కేటాయింపు 1971 జనాభా లెక్కల ఆధారంగా నిలిపివేయబడిందన్న విషయం మీకు తెలియంది కాదు. 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణనతో ఈ నిలుపుదల ముగుస్తుంది. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తప్పనిసరిగా జరుగుతుంది. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలన్నీ, ఒక్కటి కూడా మినహాయింపు లేకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే పార్లమెంటులో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయి. ఈ అసమతుల్యత గురించే మేము మొదటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఎన్డీయే ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును, అన్ని రాష్ట్రాలకు దామాషా ప్రకారం సీట్లు పెంచే ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. మీలాంటి న్యాయ నిపుణులకు ఈ రాజ్యాంగపరమైన అంశాలు పూర్తిగా తెలుసు. మరి అలాంటప్పుడు, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లును ఎందుకు వ్యతిరేకించింది? దక్షిణాది దీర్ఘకాలిక ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయ లబ్ధి పొందడానికేనా? కాంగ్రెస్ పార్టీ మా సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఆర్టికల్ 81 ప్రకారం 2026 తర్వాత ఏం జరుగుతుంది? ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది ప్రాతినిధ్యాన్ని కోల్పోవడం నిజం కాదా? అదే నిజమైనప్పుడు, ఆ నష్టాన్ని నివారించడానికి ఉద్దేశించిన రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను మీరెందుకు వ్యతిరేకించారు?" అని లోకేష్ ప్రశ్నల వర్షం కురిపించారు.

మోదీ సుదీర్ఘ మీటింగ్

మధ్యంతర సమీక్షగా నిలిచింది. పశ్చిమాసియా సంక్షోభం, ప్రధాని ఐదు దేశాల పర్యటన, ఇంధన పొదుపుపై పటిష్ఠ చర్యల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం ఏదో కీలక నిర్ణయం తీసుకోనుందని జోరుగా ప్రచారం జరిగింది.

పాలనా సంస్కరణలు: ఈ సమావేశంలో పాలనా సంస్కరణలు, ప్రభుత్వ పనితీరుపై ప్రధానంగా చర్చించారు. తొమ్మిదికి పైగా మంత్రిత్వ శాఖలు తమ ప్రగతి నివేదికలను ప్రధానికి సమర్పించాయి. అలాగే నీతి ఆయోగ్, క్యాబినెట్ సెక్రటరీ కూడా భవిష్యత్తు ప్రణాళికలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఫైళ్లను అత్యంత వేగంగా పరిష్కరించిన శాఖలను ఈ సందర్భంగా ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ నిర్ణయాలు వేగంగా అమలయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

విదేశీ పర్యటన వివరాలు: ప్రధాని మోదీ ఇటీవలి ఐదు దేశాల పర్యటన విజయవంతం కావడంపై మంత్రులు ఆయనను సత్కరించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల విజయాన్ని కూడా ప్రస్తావించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ పర్యటన విశేషాలను వివరించారు. మరోవైపు పశ్చిమాసియా సంక్షోభం, దాని వల్ల వచ్చే ఆర్థిక సవాళ్లపై మోదీ చర్చించారు. ఈ సంక్షోభం వల్ల దేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కొరియాలో, ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా జెనీవాలో ఉన్నందున ఈ భేటీకి రాలేకపోయారు. "నిన్న జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశం చాలా ఫలప్రదంగా సాగింది. దేశంలో 'ఈజ్ ఆఫ్ లివింగ్' (జీవన సౌలభ్యం), 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (వ్యాపార సౌలభ్యం) మరింత మెరుగుపరచడంపై పరస్పర ఆలోచనలు, ఉత్తమ విధానాలను పంచుకున్నాం. వికసిత్ భారత్ అనే మన ఉమ్మడి కలను సాకారం చేసుకోవడానికి పాలనా సంస్కరణలను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై కూడా చర్చించాం" అని ప్రధాని మోదీ

సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్ రెడ్డి

గిద్దలూరు, ఉషశ్రీ. గిద్దలూరు పట్టణంలో 11వ వార్డ్, గాంధీ బొమ్మ సెంటర్, బ్రిటన్ స్ట్రీట్ లోఆర్ డ బి,సి.సి కు రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తుముల అశోక్ రెడ్డి. కార్యక్రమంలో ముందుగా పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి కు స్వాగతం పలికి, శాలువా తొ సన్మానం చేశారు, బ్రిటన్ స్ట్రీట్ లో రోడ్డు ప్యాచ్ వర్క్ లో భాగంగా రు 7లక్షలు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి భూమిపూజా చేశారు అనంతరం మహిళలు మాట్లాడుతూ చాలాకాలం నుండి రోడ్డు చాలా గోరంగా గుంతలు పడ్డాయ్ అని, గత పాలకులు పట్టించుకోలేదు అని, చాలా సార్లు కింద పడి గాయాలైయ్యాయి, ద్విచక్ర వాహనాల ప్రమాదాలు కూడా జరిగాయి అని ఈ సమస్యను మేమందరం ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాము అని ఎమ్మెల్యే చొరవతో ఈ రోజు సిమెంట్ రోడ్డు వేయడానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉంది అని, వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, మహిళలందరు ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి కు ధన్యవాదములు తెలిపారు. అనంతరం మహిళలతో ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ మీరు నాకు ధన్యవాదాలు కాదు ఆశీస్సులు ఇవ్వాలి అని తెలిపారు, మీకు ఇబ్బందిగా ఉంటే వాటిని పరిష్కారించడం మీ ఎమ్మెల్యే గా నాబాధ్యత అని తెలిపారు కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్, ఆర్డ బి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, కోఅప్షన్ మెంబర్లు, వార్డ్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కిషోర్ వికాసం కార్యక్రమ నిర్వహించిన సి .డి. పి.ఓ.

గిద్దలూరు, ఉషశ్రీ . గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలోనీ గిద్దలూరు నగర పంచాయతీ లోని ఎ.బి.యం.పాలెం మరియు రావిచెట్టు వీధి లోని అంగన్వాడి సెంటర్స్ పరిధిలో గల పిల్లలకు కిషోర్ వికాసం కార్యక్రమం ను సి .డి. పి. కె .. మహిత సూపర్ వైసర్ బి.జ్యోతి అధ్యక్షతన నిర్వహించడమైనది కిషోర్ వికాసం కార్యక్రమం లో ఈ రోజు సెషన్ ఆర్థిక నిర్వహణ ముఖ్య ఉద్దేశాలు ఆర్థిక స్వేచ్ఛ పొదుపు అలవాటు గురించి తెలియపరచడం జరిగింది . పిల్లలు స్కూల్స్ మరియు వ్యక్తిగతంగా ఎదుర్కొనే సవాళ్ల గురించి అవగాహన కల్పించడం జరిగింది అలాగే పర్సనల్ హైజీన్స్ ఆత్మ విశ్వాసాన్ని పెంచే స్వీయ అవగాహన గురించి తెలియపరచడం జరిగింది అలాగే విద్య యొక్క ప్రాముఖ్యత వివాహాలను నిషేధ చట్టం మరియు కెరీర్ కౌన్సిలింగ్ , సైబర్ మరియు ఆన్లైన్ భద్రత ,ఆర్థిక నిర్వహణ మొదలగు అంశములపై అవగాహన కల్పించడమైనది. అలాగే తల్లులకు ఐ.వి. ఆర్.ఎస్.కాల్స్ గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. లబ్ధిదారులకు అంగన్వాడి సెంటర్ నుండి సర్వీసెస్ అందుతున్నాయా లేదా అనే విషయాలను తల్లుల నుండి కనుక్కోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో మెప్మా ఆర్పీలు అంగన్వాడి కార్యకర్తలు పిల్లలు పాల్గొనడం అయినది.

ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి నియామకం

అమరావతి, (ఉషశ్రీ)మే 22: రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసిందని చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు . సాధారణ పరిపాలన శాఖ విడుదల చేసిన జి.ఓ.ఆర్.టి నెం.1033 ప్రకారం ఈ మార్పులు తక్షణమే అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందిస్తున్న ఐఏఎస్ అధికారి సి. యశ్వంత్‌కుమార్ రెడ్డిని బదిలీ చేసి, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ పరిధిలోని ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గాప్రభుత్వం నియమించింది. ఈ ఉత్తర్వులలో భాగంగా ప్రస్తుతం పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ఐఏఎస్ అధికారి వైశాలి ఆర్‌కు పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ హోదాకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆమె ఈ బాధ్యతలను నిర్వర్తించనున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల అమలులో అనుభవం కలిగిన వైశాలి ఆర్‌కు అదనపు పరిపాలనా బాధ్యతలు అప్పగించడం ద్వారా జిల్లా పరిపాలనలో సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే క్రమంలో ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది.

ఇంద్రకీలాద్రి మెట్ల మార్గం మరమ్మతులు పూర్తి

ఇంద్రకీలాద్రి,ఉషశ్రీ మే 22: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన మెట్ల మార్గం మరమ్మతు పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి వీ.కే. సీనానాయక్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేశారు. ఇటీవల మెట్ల మార్గంలో తలెత్తిన చిన్నపాటి సమస్యలను గుర్తించిన ఈఓ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్ల మార్గంలో సీలింగ్ పనులు, పాతబడిన పెయింటింగ్‌లకు కొత్త రంగులు వేయడం వంటి పనులను వేగంగా పూర్తి చేశారు. శుక్రవారం కావడం తో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మెట్ల మార్గంలో భక్తిశ్రద్ధలతో మెట్ల పూజ నిర్వహించారు.

నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం

- వైఎస్ జగన్‌పై వ్యాఖ్యలు ఖండనీయం:
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్...

విజయవాడ, (ఉషశ్రీ)మే 22: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై జగన్ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక అడ్డగోలు విమర్శలు చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి భద్రత, సమయపాలన, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రోటోకాల్ ప్రకారం జరిగే పర్యటనలను తప్పుపట్టడం నాదెండ్ల మనోహర్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. హెలికాప్టర్ల కోసం రూ.222 కోట్లు ఖర్చు చేశారంటూ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలకు అయ్యే ఖర్చులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయగలదా అని ప్రశ్నించారు. అవి పార్టీ నిధులా, విరాళాల సొమ్మా, లేక వ్యక్తిగత వ్యాపారాల సొమ్మా అనే విషయాన్ని ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. 'మావిగన్' నిరసనలపై కూటమి నేతల్లో వణుకు మొదలైందని హరీష్ కుమార్ ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై జగన్ గళమెత్తితే దాన్ని హేళన చేయడం కూటమి నేతల అపరిపక్వతకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి, రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేశామని తెలిపారు. దీపం-2 పథకం పేరుతో రాష్ట్ర మహిళలను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారుల సంఖ్యను భారీగా తగ్గించారని విమర్శించారు. మొదటి విడతలో 97 లక్షల మందికి లబ్ధి కల్పించామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుతం ఆ సంఖ్యను 48 లక్షలకు ఎందుకు తగ్గించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పూర్తిగా

దెబ్బతిందని ఆరోపించిన హరీష్ కుమార్, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో నాసిరకం బియ్యం, నాణ్యతలేని ఆహారం అందుతున్నట్లు విమర్శించారు. క్యూఆర్ కోడ్‌లు ముద్రించడం కాకుండా విద్యార్థులకు పౌష్టికాహారం అందుతున్నదా అనే విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.

ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరతకు చెక్.. ఇక 'క్యూఆర్ కోడ్'తోనే పూర్తి సమాచారం

మంగళగిరి, (ఉషశ్రీ)మే 22: రాష్ట్ర ప్రభుత్వాసుపత్రుల్లో మందుల సరఫరా, వినియోగ వ్యవస్థలో భారీ మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇకపై ఆసుపత్రుల్లో ఏ మందులు అందుబాటులో ఉన్నాయో ప్రజలే నేరుగా 'క్యూఆర్ కోడ్' స్కాన్ చేసి తెలుసుకునే విధానాన్ని తీసుకురానుంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రస్తుతం అమల్లో ఉన్న 'ఇ-ఔషధి' సాఫ్ట్‌వేర్ వ్యవస్థను అత్యాధునిక సాంకేతికతతో మరింత పటిష్టం చేయనున్నారు. ఈ మేరకు ఢిల్లీకి చెందిన సీ-డాక్ ఉన్నతాధికారులు మంగళగిరిలోని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి ఏడాది సుమారు రూ.800 కోట్లతో మందులు, సర్జికల్ సామగ్రి కొనుగోలు చేస్తుండగా, అందులో రూ.600 కోట్ల విలువైన మందులను పేద రోగులకు ఉచితంగా అందిస్తోంది. అయితే మందుల నిల్వలు, సరఫరా, గడువు ముగింపు వంటి అంశాల్లో తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాన్ని రూపొందిస్తున్నారు.

కొత్త వ్యవస్థలో ముఖ్యంగా: మందుల గడువు ముగిసే ఆరు నెలల ముందే అధికారులకు అలర్ట్ సందేశాలు వెళ్లనున్నాయి. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని ఆసుపత్రుల్లో మందుల నిల్వలను 'గ్లోబల్ డ్యాష్‌బోర్డ్' ద్వారా పర్యవేక్షించనున్నారు. టెండర్ ప్రకారం మందుల సరఫరా జరుగుతోందా లేదా అన్నది రియల్‌టైమ్ లో గమనించే విధానం అమలు చేయనున్నారు. 'మనమిత్ర' యాప్ ద్వారా కూడా మందుల లభ్యత తెలుసుకునే సదుపాయం కల్పించనున్నారు. ఆయుష్ మందుల సరఫరాను కూడా 'ఇ-ఔషధి' పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రజలకు పారదర్శకంగా, సమయానికి మందులు అందేలా ఈ మార్పులు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం

- అభిషేక సేవలోనూ 5 వేల మంది సర్వదర్శన భక్తులకు దర్శనం
- టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి

తిరుమల, (ఉషశ్రీ) మే 22: వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగినప్పటికీ సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అత్యంత సమర్థవంతంగా దర్శన ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసి టైమ్ మేనేజ్మెంట్, క్యూలైన్ల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించడంతో దర్శనాల సంఖ్యలో గణనీయమైన వృద్ధి సాధ్యమైందన్నారు. ప్రతిరోజూ సాధారణ దర్శనాలతో పాటు అదనంగా 15 వేల మందికి పైగా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా శ్రీవారి అభిషేక సేవ సమయంలోనూ ఐదు వేల మంది సర్వదర్శన భక్తులకు దర్శనం కల్పించడం ద్వారా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. సాధారణంగా గురువారం నాడు శ్రీవారికి నిర్వహించే వారపు కైంకర్యాల కారణంగా దర్శన సమయం తక్కువగా ఉన్నా కూడా తొలిసారి రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం కల్పించడం టీటీడీ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ప్రతి గంటకు క్యూలైన్ల పరిస్థితిని ఉన్నతాధికారులు సమీక్షిస్తూ, అవసరమైన నిర్ణయాలను తక్షణమే అమలు చేయడం వల్ల దర్శన ప్రక్రియ మరింత వేగవంతమైందన్నారు. వేసవి రద్దీ నిర్వహణలో టీటీడీ విభాగాలతో పాటు విజిలెన్స్, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయడం విశేష ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు, వైద్య సేవలు, క్యూలైన్లలో సౌకర్యాలు నిరంతరాయంగా అందించేలా అన్ని విభాగాలు అప్రమత్తంగా పనిచేస్తు న్నాయని చెప్పారు. సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన దర్శనం కల్పించడమే టీటీడీ ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం అధికార యంత్రాంగం అంకితభావంతో సేవలందిస్తోందని అదనపు ఈవో తెలియజేశారు.

నాలా పేరుతో భారీ గుంతలు కాలనీ కీ భవిష్యత్ లో ప్రమాదకరం.. బిజెపి నిరసన కార్యక్రమం..

మియాపూర్ ఉష శ్రీ ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియో కాలనీలో ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, స్థానికుల అభిప్రాయాలను పూర్తిగా పక్కనపెట్టి నాలా పనుల పేరుతో భారీ గుంతలు తవ్వడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. కమిషన్ల కోసం చేపడుతున్న ఈ పనుల వల్ల కాలనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ నాయకత్వం రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకులు సమ్మెట ప్రసాద్ తో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నాలా పనుల వల్ల కాలనీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ప్రజలకు ఇబ్బందులు భవిష్యత్ లో ప్రమాదాలు మాత్రమే ఎదురవుతాయని నాయకులు అధికారులను నిలదీశారు. ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా, సరైన భద్రతా చర్యలు పాటించకుండా పనులు చేపట్టడం పూర్తిగా నిర్లక్ష్యపూరిత చర్య అని మండిపడ్డారు. ఈ సమస్యను త్వరలోనే భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించిన తర్వాతే పనులపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులతో జరిగిన చర్చల అనంతరం నాలా పనులను తాత్కాలికంగానిలిపివేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వేదఘోషల నడుమ వైభవంగా గోవిందరాజ స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- మే 23న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం
- నవదిన బ్రహ్మోత్సవాలకు తిరుపతి దివ్యక్షేత్రం ముస్తాబు

తిరుపతి, 2026 మే 22: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ వేదఘోషలు, మంగళవాయిద్యాలు, వైదిక మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, సహస్రనామార్చన సేవలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సేనాధిపతి ఉత్సవం, ముఖ మండపంలో వేంచేపు, సమర్పణ, ఆస్థానం తదితర వైదిక కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. యాగశాలలో ప్రత్యేక పూజల అనంతరం అంకురార్పణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : శ్రీ గోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. వేసవి నేపథ్యంలో చలువ పందిళ్లు, వైట్ పెయింట్, ఆలయం పరిసరాలలో ఆకట్టుకునేలా రంగోలీలు, విద్యుత్ అలంకరణలు, పెయింటింగ్స్, పుష్పలంకరణలు తదితర ఏర్పాట్లు చేపట్టారు.

మే 23న ధ్వజారోహణం: బ్రహ్మోత్సవాల తొలి రోజు అయిన మే 23న ఉదయం 07.35 గంటల నుండి 08.49 గంటల మధ్య మిథున లగ్నంలో ధ్వజారోహణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతం, ఆలయ శుద్ధి, తోమాల సేవ, అర్చన సేవల అనంతరం ధ్వజస్తంభానికి తిరుమంజనం, పూజలు, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగనున్నాయి. తదుపరి ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం, శుద్ధి, సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు తిరువీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు నిర్వహించనున్న వాహనసేవలు భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నాయి. ముఖ్యంగా మే 27న గరుడవాహన సేవ, మే 30న రథోత్సవం బ్రహ్మోత్సవాల ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి.

వాహనసేవల వివరాలు

24.తేది ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం
25.తేది ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం
26.తేది ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం
27.తేది ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం
28తేది ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం
29.న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం
30.న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం
31.న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం

బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై భక్తులను అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

విజయవాడ, మే 22: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో శుక్రవారం నిర్వహించిన 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన రాధా కృష్ణ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య కళాకారుడు టీ . విజయ్ రామరాజు బృందం ప్రదర్శించిన సంప్రదాయ కూచిపూడి నృత్యాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు తమ అభినయం, ముద్రలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా అమ్మవారి వైభవాన్ని ప్రతిబింబించే 'నవదుర్గ' మరియు 'అయిగిరి నందిని' నృత్య రూపకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే 'అలోకయే శ్రీబాలకృష్ణం', 'చంద్రచూడ' మరియు 'అర్ధనారీశ్వరం' వంటి భక్తిరస ప్రధాన నృత్య ప్రదర్శనలు ఇంద్రకీలాద్రి క్షేత్రానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి. గంటకు పైగా సాగిన ఈ కార్యక్రమాన్ని భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఆలయ అధికారులు కళాకారులను శాలువాలతో సత్కరించి, అమ్మవారి శేషవస్త్రం మరియు ప్రసాదాలను అందజేశారు. వీకెండ్ ప్రారంభం కావడంతో అమ్మవారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఆస్వాదించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.

భక్తురాలు పోగొట్టుకున్న బంగారు బ్రాస్లెట్‌ను అందజేసిన ఆలయ హోంగార్డులు

పెనుగంచిప్రోలు,(ఉషశ్రీ)మే 22: శ్రీ తిరుపతమ్మ దేవస్థానంలోని అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు పోగొట్టుకున్న సుమారు రూ.1.50 లక్షల విలువైన బంగారు బ్రాస్లెట్‌ను ఆలయ హోంగార్డులు చాకచక్యంగా గుర్తించి బాధితురాలికి తిరిగి అందజేశారు. సూళ్లూరుపేటకు చెందిన ఓ భక్తురాలు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రత్యేక వాహనంలో తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. వాహనం దిగి ఆలయానికి వెళ్తున్న సమయంలో ఆమె చేతికి ఉన్న బంగారు బ్రాస్లెట్ మార్గమధ్యంలో జారిపోయింది. అమ్మవారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన భక్తురాలు బ్రాస్లెట్ కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఆలయ హోంగార్డులను ఆశ్రయించారు. దీనిపై పోలీసులు, హోంగార్డులు, ఆలయ ఏఈ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను పరిశీలించారు. వాహనం దిగిన ప్రాంతంలో బ్రాస్లెట్ జారిపోయినట్లు, దాన్ని మరో మహిళ తీసుకున్నట్లు గుర్తించారు. ఆమె ధరించిన దుస్తుల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టి మునేటి అవతల ఉన్న మామిడి తోట వద్ద ఆమెను గుర్తించారు. విచారణలో గుడి వద్ద తనకు బ్రాస్లెట్ దొరికిందని ఆమె అంగీకరించి, వెంటనే తిరిగి అప్పగించారు. ఆలయ అధికారుల సమక్షంలో హోంగార్డులు ఆ బ్రాస్లెట్‌ను బాధితురాలికి అందజేశారు. ఘటనపై వేగంగా స్పందించి, సీసీ కెమెరాల సహాయంతో బంగారు ఆభరణాన్ని గుర్తించి తిరిగి అందజేసిన హోంగార్డులను ఆలయ కార్యనిర్వహణాధికారి మహేశ్వర్ రెడ్డి , గ్రామ పెద్దలు, పలువురు భక్తులు అభినందించారు.

తిరుమలలో భక్తుల రద్దీ నిర్వహణకు పకడ్బందీ చర్యలు

క్యూలైన్లు, ట్రాఫిక్, అన్నప్రసాదాల పంపిణీపై అదనపు ఈవో, జిల్లా ఎస్పీ సంయుక్త తనిఖీలు

తిరుమల, 2026 మే 22: వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ సుబ్బారాయుడుతో కలిసి శుక్రవారం సాయంత్రం తిరుమలలోని దర్శన క్యూలైన్లు, ట్రాఫిక్, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో భక్తులతో స్వయంగా మాట్లాడి టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం క్యూలైన్లలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ భక్తుల రద్దీ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, టీటీడీ విజిలెన్స్, ఇతర విభాగాలు సమన్వయంతో 24ఐ7 పాటు ఆకుంఠిత దీక్ష తో పనిచేస్తున్నాయని చెప్పారు. క్యూలైన్లలో భక్తులను క్రమబద్ధంగా పంపిస్తూ తొక్కిసలాటలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బందికి ప్రత్యేక సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. శుక్రవారం అత్యధిక సంఖ్యలో వాహనాలు తిరుమలకు వచ్చినప్పటికీ, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలో 320కు పైగా ఉచిత బస్సు సర్వీసులు నడుపుతున్నామని, అదనంగా ఏపీఎస్ఆర్టీసీ ద్వారా మరో 100కు పైగా ట్రిప్పులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగను నిరంతరాయంగా అందిస్తున్నామని చెప్పారు. రోజుకు సుమారు నాలుగు లక్షల మందికి సరిపడా అన్నప్రసాదాలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజుకు దాదాపు 45 వేల లీటర్ల మజ్జిగ, 50 వేల లీటర్ల పాలను భక్తులకు అందిస్తున్నామని చెప్పారు. అన్ని విభాగాలు షిఫ్టుల వారీగా 24 గంటలపాటు పనిచేస్తుండగా, మొబైల్ టీమ్స్, కమ్యూనికేషన్ వ్యవస్థల ద్వారా వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేశామని పేర్కొన్నారు. అదనపు శ్రీవారి సేవకులను నియమించి భక్తులకు సేవలను మరింత విస్తరించామని తెలిపారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా అన్నమాచార్య కీర్తనలు, శ్రీవారి మహత్యాన్ని నిరంతరం ప్రసారం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా భక్తులు అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ మే నెల ప్రారంభం నుంచే భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి, శ్రీవారి మెట్లు తదితర ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించినట్లు చెప్పారు. తిరుమలలో అదనపు ఎస్పీ స్థాయి అధికారితో పాటు డీఎస్పీలు, ప్రత్యేక బృందాలు 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోజుకు సుమారు 16 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు. టీటీడీ విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాయని వెల్లడించారు. భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అన్ని విభాగాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్-100 లేదా టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని భక్తులకు సూచించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, సోమన్నారాయణ, ఈ ఈ శ్రీనివాస్, వీజీవో సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, ఇతర టీటీడీ, పోలీసు అధికారులు పాల్గొన్నారు

జగన్ రాజకీయాలపై సానా సతీష్ బాబు విమర్శలు

అమరావతి,(ఉషశ్రీ) మే 22: వైసీపీ అధినేత జగన్ మోహన రెడ్డి హత్యలు, కుట్ర రాజకీయాలకు కేరాఫ్‌గా మారారని రాజ్యసభ సభ్యుడు సాన సతీష్ బాబు విమర్శించారు. ఈ మేరకు ఒక ప్రకటన లో మాట్లాడుతూ వంగవీటి మోహన రంగహత్య కేసుతో సంబంధం ఉన్న కుటుంబాలకు వైసీపీలో కీలక పదవులు ఇవ్వడం ద్వారా జగన్ ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. దేవినేని అవినాష్‌కు జిల్లా అధ్యక్ష పదవి, కడియాల బుచ్చిబాబుకు పదవులు ఇవ్వడం రంగా అభిమానుల భావోద్వేగాలను దెబ్బతీసే చర్యలని అన్నారు. రంగా గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన గౌతమ్ రెడ్డికి ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పదవి ఇవ్వడం కూడా అవమానకరమని పేర్కొన్నారు. రంగా అభిమానుల ఓట్లు కావాలే కానీ ఆయన గౌరవం అవసరం లేదా అని జగన్‌ను నిలదీశారు. జగన్ వైఖరిని ప్రజలు ఇప్పటికే గుర్తించి వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఇదే విధానం కొనసాగితే పార్టీ మరింత రాజకీయ పతనాన్ని చవిచూస్తుందని సానా సతీష్ బాబు హెచ్చరించారు.

సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు: ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట,(ఉషశ్రీ)మే 22: పల్నాడు జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవడ అరవింద బాబు తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో తొలిసారిగా విడుదల చేసిన ఇరిగేషన్ క్యాలెండర్‌లో వరికపుడిశల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, బొల్లాపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 36 కీలక సాగునీటి ప్రాజెక్టులకు స్పష్టమైన షెడ్యూల్ రూపొందించి పనులను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వరికపుడిశల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రెండు దశల్లో మొత్తం 1.29 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. తొలి దశలో వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాలకు 24,900 ఎకరాలకు, రెండో దశలో పల్నాడు జిల్లాలోని ఆరు మండలాలకు 1.04 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టుకు తొలి దశలో రూ.340 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. పోలవరం-బనకచర్ల లింకేజ్‌లో భాగంగా ప్రతిపాదించిన బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల సామర్థ్యం ఉండనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి వరద జలాలను రాయలసీమ ప్రాంతాలకు తరలించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో సాగునీటి ప్రాజెక్టులు కచ్చితమైన గడువులతో పూర్తి అవుతాయని, పల్నాడు రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

'టూరిస్ట్ పోలీస్' విధానంపై ప్రభుత్వం దృష్టి.. పర్యాటకులకు భద్రతే లక్ష్యం: పవన్ కళ్యాణ్

అమరావతి, (ఉషశ్రీ)మే 22: రాష్ట్రంలో పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి అమలుకు తీసుకువెళ్లనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో అటవీ, పర్యాటక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 200 ప్రముఖ దర్శనీయ ప్రాంతాలను గుర్తించి, అక్కడి సదుపాయాలు, అభివృద్ధి అవకాశాలపై ఐదు రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా 50 వేల మంది యువతకు ఉపాధి కల్పించవచ్చని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసి, స్థానిక ప్రజలకు ఆర్థిక బలం చేకూర్చాలని సూచించారు. కర్నూలు జిల్లాలో కృష్ణజింకల సంరక్షణ కేంద్రం, నల్లమల అటవీ ప్రాంతాలు, నెల్లూరు జిల్లాలో ఫ్లెమింగో పక్షుల విడిది కేంద్రాలు వంటి ప్రత్యేక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యాటకులకు అవసరమైన వసతులు, రూట్ మ్యాప్స్, సమీప ఆకర్షణీయ ప్రాంతాల వివరాలతో ప్రత్యేక యాప్ రూపొందించాలని అధికారులకు సూచించారు. అలాగే దేవాదాయశాఖతో సమన్వయం చేసుకుని ఆధ్యాత్మిక పర్యాటకాన్ని కూడా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇన్‌స్టాగ్రామ్ పరిచయంతో మోసం..

విజయవాడ, (ఉషశ్రీ)మే 22: సోషల్ మీడియా పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఓ మహిళను మోసం చేసి సుమారు 250 గ్రాముల బంగారం కాజేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. మధురానగర్‌కు చెందిన మహిళకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పవన్ సాయి అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నానని చెప్పి, రూ.50 వేల పెట్టుబడి పెడితే రూ.1 లక్ష వస్తుందని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన మహిళ మొదట తన బ్రాస్లెట్‌తో పాటు కొన్ని బంగారు వస్తువులు ఇచ్చింది. ఆ తర్వాత మరిన్ని డబ్బులు కావాలంటూ విడతల వారీగా ఇవ్వకపోతే ఇంట్లో విషయం చెబుతానని బెదిరించాడు. భయంతో తన బంగారంతో పాటు ఇంట్లో ఉన్న అత్తగారి నగలను కూడా ఇచ్చింది. మొత్తం సుమారు 250 గ్రాముల బంగారం అతనికి ఇచ్చినట్లు సమాచారం. కొంతకాలానికి ఇంట్లో బంగారం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ప్రశ్నించగా బాధితురాలు జరిగిన విషయం వెల్లడించింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు గుణదల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గోదావరి పుష్కరాలకు వైభవంగా ఏర్పాట్లు

(ఉష శ్రీ- కొవ్వూరు) : గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు చేపడుతోందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గంలోని వాడపల్లి సమీప గోంగూరలంక ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి ముఖ్యమంత్రివర్యులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఘాట్ల ఆధునికీకరణ, రహదారుల విస్తరణ, యాత్రికులకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు పేర్కొన్నారు. పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు వెల్లడించారు. గోంగూరలంక ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే క్రమంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఆలోచన చెయ్యడం ద్వారా గోంగూర లంక ప్రాంతంలో క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేయడం జరిగింది అని తెలిపారు. థీమ్ పార్కు కోసం ముందుకు వొచ్చిన ప్రతినిధులు ఆలోచన చెయ్యడం వల్ల వాస్తవ పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేయడం కోసం అధికారులతో కలిసి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. గోదావరి నదీ మధ్యలో ఉండటం వల్ల ఇక్కడి నేల స్వభావం, పర్యావరణ పరిస్థితులు, అభివృద్ధి అవకాశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. అన్ని అంశాలు అనుకూలిస్తే పుష్కరాల నాటికి ఈ ప్రాంతంలో ప్రత్యేక థీమ్ పార్కును అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. మరో 15 నుంచి 20 రోజుల్లో సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గోంగూరలంక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పుష్కరాల సందర్భంగా దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రెవెన్యూ, ఇరిగేషన్, పర్యాటక శాఖల సమన్వయంతో గోంగూరలంక ప్రాంతంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధ్యయనం చేసి, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ పర్యటనలో టూరిజం ప్రాంతీయ సంచాలకులు ఎన్‌వీవీఎస్‌ఎన్ మూర్తి, గోదావరి హెడ్‌వర్క్స్ ఈఈ జి. శ్రీనివాసరావు, జిల్లా టూరిజం అధికారి పి. వెంకటచలం, తహసీల్దార్ డి. దుర్గాప్రసాద్, ఎంపీపి కాకర్ల నారాయుడు, స్థానిక నేతలు సూరపని సూర్య భాస్కర రామ్మోహన్, బేతిన నారాయణ, సుంకర సత్తిబాబు, బొడపాటి వెంకట ముత్యాలరావ్ , కాకర్ల బ్రహ్మాజీ, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయస్ఫూర్తి తో ముందుకు సాగాలి

(ఉష శ్రీ- అమలాపురం) విద్యార్థులు సమయస్ఫూర్తితో ముందుకు సాగాలని డి ఆర్ ఒ వి. సుబ్బారావు స్థానిక కలెక్టరేట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. డి ఆర్ ఒ వి. సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగం 2026 మే నెలలో నిర్వహించనున్న ౨౧౫ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైమ్ టేబుల్‌ను విడుదల చేసిందన్నారు. ఈ పరీక్షలు మే 25 నుండి జూన్ 4 వరకు ఉదయం 9:30 గంటల నుండి నిర్వహించబడనున్నాయని తెలిపారు. మే 25న ప్రథమ భాష, మే 26న ద్వితీయ భాష, జూన్ 05న ఇంగ్లీష్, మే 29న గణితం, మే 30న భౌతిక శాస్త్రం, జూన్ 1న జీవ శాస్త్రం, జూన్ 2న సామాజిక శాస్త్రం పరీక్షలు జరుగనున్నాయని తెలియజేసారు. విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి ముందుగానే చేరుకోవాలని తెలిపారు. మే 28న బక్రీద్ కారణంగా జూన్ 05 న ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయం మంగళగిరి నుండి అధికారికంగా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో 77 అర్జీల స్వీకరణ

(ఉష శ్రీ- కొవ్వూరు) కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కోసం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 77 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్త అర్జీలతో పాటు గతంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇచ్చిన వినతులు కూడా వచ్చాయని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సిన సమస్యల కోసం ప్రజలు నేరుగా కలెక్టరేట్‌కు రావడం జరుగుతోందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించి స్పందిస్తే 100 శాతం వరకు అర్జీల పరిష్కారానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భూ సమస్యల విషయంలో రికార్డుల స్థితి, సమస్య పరిష్కార అవకాశాలపై అక్కడికక్కడే స్పష్టత ఇస్తే ప్రజలకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. సమస్యలపై సరైన వివరణ ఇవ్వడం వల్ల ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రజలు మరియు అధికారులు పరస్పర అవగాహనతో వ్యవహరిస్తే అర్జీల సంఖ్య కూడా తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. సోమవారం, బుధవారం రోజుల్లో ప్రజలు నేరుగా కలెక్టర్‌ను కలవవచ్చని, మిగిలిన రోజుల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. పంచాయతీ, రెవెన్యూ తదితర సమస్యలపై గ్రామస్థాయిలో పరిశీలన చేసి ప్రజలకు స్పష్టత ఇవ్వడం ద్వారా సమస్య పరిష్కార మార్గం చూపవచ్చన్నారు. ఒక గ్రామాన్ని పలుమార్లు సందర్శించడం ద్వారా అక్కడి సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కారం చూపడం సాధ్యమవుతుందని తెలిపారు. అర్జీలపై మార్గదర్శకాల ప్రకారం పరిష్కారం సాధ్యమా కాదా అన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వారం వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి అర్జీపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగిన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందిస్తారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "ఒక నెల -- ఒక నియోజకవర్గం" కాన్సెప్ట్‌లో భాగంగా తొలిసారిగా కొవ్వూరు నియోజకవర్గంలో ఈ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో సహా జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో పరిష్కారం కాకుండానే పరిష్కారం అయినట్లు సంతకాలు తీసుకుంటున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నియోజకవర్గ స్థాయిలోనే ప్రజల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజలకు స్పష్టమైన పరిష్కారం లేదా సమస్య స్థితిగతులపై పూర్తి అవగాహన కల్పించవచ్చన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ఫిర్యాదులు లేని గ్రామాల లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించిన అర్జీలను ఈ వారంలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారం కాని అంశాలపై సంబంధిత అర్జీదారులను పిలిచి కారణాలు వివరించాలని సూచించారు. మార్గదర్శకాలు మరియు కాలపరిమితి ప్రకారం అర్జీలను పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే ఆనందరావు తాసిల్దారులు డి దుర్గాప్రసాద్ , లక్ష్మీ లావణ్య, ఎం మేరికమ్మ , జిల్లా అధికారులు, నియోజకవర్గం పరిధిలోని మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొన్ని అర్జీలు: పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన పీవీవీ సత్యనారాయణ తన పంట పొలం మీదుగా విద్యుత్ వైర్లు వెళ్లడం వల్ల పొలంలో పని చేసే కూలీలకు ప్రమాదం ఏర్పడుతోందని, లైన్‌మ్యాన్ ఇబ్బందులు కలిగిస్తున్నారని, రహదారి పేరుతో పంటను పాడుచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని ఎలక్ట్రికల్ డీఈను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. వేములూరుకు చెందిన పి . పుల్లారావు గతంలో కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో రెండు అర్జీలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని వివరించారు. సమస్య వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంపీడీవోకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొవ్వూరుకు చెందిన కర్రీ శివశంకర్ తన కుమార్తె కర్రీ గుణదీపిక (11 సంవత్సరాలు) దివ్యాంగురాలిగా ప్రస్తుతం రూ.6 వేల పెన్షన్ పొందుతోందని, దానిని రూ.15 వేలకు పెంచాలని కోరారు. దీనిపై మెడికల్ అధికారులతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు కొవ్వూరు సత్యవతి నగర్‌కు చెందిన వై. ఆనందం తమ కాలనీలో పక్కా రోడ్లు, మురుగునీటి కాలువల సమస్య పరిష్కారం కోరుతూ అర్జీ సమర్పించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కొవ్వూరు తోగుమ్మికి చెందిన మద్దినాల శోభన్ బాబు తమ గ్రామంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆబోతు రాజేష్ ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే రెండు సార్లు పీజీఆర్ఎస్‌లో అర్జీలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

వేసవి తీవ్రతను ఎదుర్కొనేందుకు రాజమహేంద్రవరం నగరంలో 39 చలివేంద్రాలు ఏర్పాటు : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

(ఉష శ్రీ- రాజమహేంద్రవరం) మండుతున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తి నివారణకు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని 39 ప్రాంతాల్లో ప్రత్యేకంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు చల్లని, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ఈ సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. పుష్కర్ ఘాట్, కంబాల చెరువు జంక్షన్, కోటిపల్లి బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు, లాలాచెరువు, మోరంపూడి జంక్షన్, శ్యామల నగర్, సీతంపేట, గోకవరం బస్టాండ్, ఆవ రోడ్ తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా చల్లని తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. "నీరు జీవానికి ఆధారం... శుద్ధమైన నీరు ఆరోగ్యానికి బలం" అనే సందేశంతో ప్రజలు ఈ సేవలను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వేసవి కాలంలో హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ౨౧౫, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తరచుగా తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు వీలైనంత వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లైట్ కలర్, పలుచని పత్తి దుస్తులు ధరించడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, డీహైడ్రేషన్, అధిక శారీరక శ్రమ, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. హీట్ స్ట్రోక్ లక్షణాలైన అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, తల తిరగడం, అధిక చెమటలు లేదా పొడి చర్మం, వాంతులు, బలహీనత వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 104 కు కాల్ చేయాలని సూచించారు. "నీరు తాగండి... ఆరోగ్యంగా ఉండండి... జీవితాన్ని రక్షించండి", "ఎండలను జయిద్దాం -- ఆరోగ్యాన్ని కాపాడుకుందాం", "హీట్ స్ట్రోక్ నివారణే ఉత్తమ రక్షణ" అనే సందేశాలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజల కోసం... ప్రజల సేవలో భాగంగా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ చేపట్టిన ఈ చలివేంద్రాల ఏర్పాట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమలాపురం ఆర్డీవో కార్యాలయం లో పి జి ఆర్ ఎస్

(ఉష శ్రీ - అమలాపురం) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (౨౧+౫) ద్వారా ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అమలాపురం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్.మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తొలిసారిగా పి జి ఆర్ ఎస్ ను అమలాపురం నియోజక వర్గం పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఒక నియోజకవర్గానికి చెందిన మండల పరిధిలో స్థానిక శాసన సభ్యులు ఎంపిక చేయగా, ఆయా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ౨౧+౫ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అమలాపురం నియోజకవర్గానికి సంబంధించిన "గ్రీవెన్స్ డే" కార్యక్రమం ఈ నెల 22-05-2026 తేదీన ఉదయం 10. గంటలకు అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక శాసన సభ్యులు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించనున్నారని పేర్కొన్నారు. అమలాపురం నియోజకవర్గ పరిధిలోని అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

'వెలుగు'లో చీకటి కోణం

- లంచం ఇస్తేనే లోన్లు మంజూరు చేయిస్తాం
- తీర్మానం వ్రాస్తే ఒక్కొకరు 300రూ,లోన్ మంజూరు చేయిస్తే మొత్తం 30 వేలు లంచం ఇవ్వాలట
- వెలుగు సిసి ఎపిఎం,మండల అధికారులకు చెప్పిన కనికరించని విఓఏ

త్రిపురాంతకం ఉష శ్రీ మే 22 :-మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న నిధులు పక్కదారిపడుతున్నాయి. పొదుపు సభ్యులకు తెలియకుండా గ్రూపు లీడర్లు, వీవోఏలు వాడేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.త్రిపురాంతకం వెలుగు కార్యాలయాలు అవినీతికి ఆలవాలంగా మారాయి అంటున్నారు డ్వాక్రా మహిళా సంఘాలు.వెలుగులో అవినీతి కంపుకొడుతోంది. అనేక అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా ఆ శాఖ ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని . ప్రధానంగా స్త్రీనిధికి సంబంధించి వీవోఏల సిఫార్సుల మేరకు రుణాల కోసం నిధులు మంజూరు చేస్తున్నారు. అయితే అవి పెద్దఎత్తున గోల్‌మాల్ అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.వివరాలలోకి వెళితే త్రిపురాంతకం మండలం లోని గణపవరం గ్రామంలో ఎస్సి పాలెం కి సంభందించి అధికారికంగా విఓఏ గా పరిమి శోభా కాగా ఆ స్థానం లో పరిమి డేవిడ్ అనే అతను పని చేస్తున్నాడని ఆ పాలెం కు సంభందించిన చందు పొదుపు సంఘం గ్రూప్ సభ్యులు గతంలో స్థానిక స్టేట్ బ్యాంకు లో ఋణం తీసుకొని అప్పు వాయిదాలు ప్రకారం తీర్చారు.మళ్ళీ నూతనంగా లోన్ ఋణం పొందటానికి విఓఏ డేవిడ్ దగ్గరకు గ్రూప్ సభ్యులు వెళ్లి అడుగగా గ్రూప్ లో పది మంది ఒక్కొక్కరు 300 రూ చొప్పున చెల్లిస్తే తీర్మానం వ్రాస్తాను మళ్ళీ బ్యాంకు ఋణం మంజూరు చేయిస్తా గ్రూప్ మీద 30 వేల రూపాయలు ఇస్తాం అంటేనే పని చేస్తా అని హుకుం జారీ చేశారు.మేము అంత ఇచ్చుకోలేము మళ్ళీ అప్పు వాయిదాల ప్రకారం మొత్తం చెల్లించాలి ఏదో చూసి పెట్టండి అని అడుగగా ఆ విధంగా అయితేనే తీర్మానం వ్రాస్తాను లోన్ మంజూరు చేయిస్తా అని డిమాండ్ చేయగా వెలుగు సిసి జ్యోతి కి పిర్యాదు చేశారు.స్పందన లేకపోవటంతో వెలుగు ఎపిఎం ఎడ్వర్డ్ కి పిర్యాదు చేసిన కూడా పలితం లేక పోవటంతో ఆ గ్రూప్ సభ్యులు మండల తహశీల్దార్ విజయ భాస్కర్ కు ,ఎంపిడిఓ బివి నరసింహ మూర్తి కి పిర్యాదు చేశామని వారు పేర్కొన్నారు.

ఎంత మందికి చెప్పినా ఆమ్యామ్య ఇవ్వాల్సిందే వాళ్ళు తీసుకోవటం లేదా అన్న తీరు : స్థానిక మండల అధికారులకు ఫోన్ చేసినా ఆ విఓఏ ఫోన్లు ఎత్తకుండా తీర్మానం వ్రాయకుండా 44 డిగ్రీల ఎండల్లో రోజు త్రిపురాంతకం వెలుగు కార్యాలయానికి తిరగటం కష్టం గా ఉందని అధికారులు పట్టించుకోవటం లేదని చందు పొదుపు గ్రూప్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెలుగు శాఖ లకు సంభందించిన ఎపిఎం ఎడ్వర్డ్ కి పిర్యాదు చేసిన అతను ఫోన్లు ఎత్తటం లేదు నేను మాత్రం ఏమి చెయ్యను అన్నట్టు సమాచారం.లోన్ మంజూరు చేయడానికి ఎవరికీ లంచం చెల్లించవద్దు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం.బ్యాంకు లోన్లు లేదా ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరయ్యే రుణాలకు అధికారులు, సిబ్బంది లంచం అడగడం చట్టరీత్యా నేరం. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, మీరు ఎలాంటి భయానికి గురికాకుండా అవినీతి నిరోధక శాఖ లేదా సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు అని అవినీతి నిరోధక శాఖ ప్రకటిస్తున్నా అధికారుల తీరు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి సిఐటియు నాయకుల డిమాండ్..!!

శ్రీశైల మండలం ఉష శ్రీ మే:22: కంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిఐటియు నాయకులు. డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆఫీసు దగ్గర డీజిల్ లేని ఆటో లాగుతూ నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమానికి సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమం ఉద్దేశించి .సిఐటియు జిల్లా కమిటీ .సభ్యులు .మునిపాటి చిన్న మారెన్న. మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా ఇరాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం మన దేశంపై ఉందని చెప్తూ ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం హఠత్తుగా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉండబోతుందని ప్రజలందరూ పొదుపు పాటించాలని పాఠాలు చెబుతూ మరోవైపు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యులపై మోయలేని బారాల మోపడం ఎంతవరకు సమంజసం మనీ అంతర్జాతీయ మార్కెట్లో.క్రూడ్‌ఆయిల్ ధరలు తగ్గినప్పుడు వినియో దారులకు ఎందుకు తగ్గించడం లేదని. వారు ప్రశ్నించారు .యుద్ధ సమయంలో ఇరాన్ రష్యా దేశాలు మన దేశానికి ఎటువంటి షరతులు లేకుండా తక్కువ ధరకు ముడిచేమురు సరఫరా చేశాయని అయితే రష్యా ఇరాన్ వద్ద పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేయొద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలు విధిస్తే సామంత రాజు లాగా కిక్కురు మనకుండా అమలు చేస్తున్నారు. బిజెపి మేధావులు ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని వారు దేశభక్తులే అయితే సామాన్యులపై ఎందుకు బారాల మోపుతున్నారు అని అన్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ పెరుగుదలతో అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధాన్యము ఉప్పు పప్పు తదితర వాటిపై రవాణా చార్జీలు తిరిగి ప్రజల పైన విపరితమైన భారాలు పడతాయని ధరలకు పెరుగుదల అనుగుణంగా ఉద్యోగులకు స్కీం వర్కర్స్ కు మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ కు హాసోర్సింగ్ వర్కర్స్ కు వేతనాలు పెరగడం లేదని.అన్నారు. ధరలో పెరుగుదల సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి భరించలేని భారం అవుతుంది ని. అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫారెస్ట్ యూనియన్ నుండి దర్శనం రమేష్ బలరాం భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి అధ్యక్షులు ఏ రాము చంటి నిరంజన్ తదితర నాయకులు హాజరైనారు

మార్కాపురం జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో స్పాట్ లో పరిష్కారం

మార్కాపురం ఉష శ్రీ మే 22 :- మార్కాపురం పట్టణంలోని మాధవి గ్రాండ్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెండో శుక్రవారం కూడా విజయవంతంగా కొనసాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, డిఆర్వో వెంకట శివరామిరెడ్డి ,ఆర్డిఓ ప్రభాకర్ రావు పాల్గొని ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్నారు. వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, పింఛన్లు, రెవెన్యూ, గృహాలు, తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించిన అధికారులు, వెంటనే పరిష్కరించగల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ విజయ సునీత స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో పాటు, అధికారులు సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చూపుతున్న చొరవపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం... సమాజ నిర్మాణంలో భాగస్వామ్య లక్ష్యం!

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ ఆంధ్ర రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరిగినటువంటి టిడిపి పోలిట్ బ్యూరోలో కీలక నిర్ణయం. స్త్రీ శక్తి థీమ్ తో సరికొత్త దిశగా మహానాడు 2026 ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం.. సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కల్పిస్తూ ఈనెల జరిగే 27, 28 తేదీలలో జరిగే వర్చువల్ గా జరిగే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు పత్రిక ప్రకటనలో తెలిపారు.

గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

ఆదోని ఉష శ్రీ మే 22 :- ఆదోని పట్టణం, వసంత టాకీస్ సమీపంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం వత్ససహిత గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిసినవి. ప్రతిరోజు ఇస్కాన్ ధర్మప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు మహేంద్రకర్ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు జె. ఈశ్వరరావు, కార్యదర్శి జవేల్కర్ బాబురావు, సంయుక్త కార్యదర్శి జె. వెంకటేశ్వరరావు, కోశాధికారి పతంగి నరసింగరావు, వడే రఘు, సూత్రవే ఆనంద్, సరోదే వెంకోబరావుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

శ్రీశైలం దేవస్థానం ఉష శ్రీ మే:22: లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణం లోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించారు ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించారు కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయని ఆలయ అధికారులు మీడియాకు తెలిపారు

శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

శ్రీశైల దేవస్థానం ఉష శ్రీ మే:22: లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించారు ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించి ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించి పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుందని ఆలయ అధికారులు మీడియాకు తెలిపారు

అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైల దేవస్థానం ఉష శ్రీ మే:22: లోకకల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించారు ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించారు కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించి లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించారు

5 రోజులు వడగాల్పుల తీవ్రత.. కలెక్టర్ కీలక సూచనలు!

మార్కాపురం ఉష శ్రీ మే 22 :- ప్రజలు రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సూచించారు. జిల్లాలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉండటంతో పాటు తీవ్రమైన ఎండలు, వడగాల్పులు వీసే అవకాశముందని ఆమె తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, నేరుగా ఎండలో ఎక్కువసేపు ఉండకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రైతులు, కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని అధికారులు సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించాలని కలెక్టర్ విజయ సునీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానములు ఉష శ్రీ మే 22:-మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండల కేంద్రంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆలయాలు కొండపై కొలువైన శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం చెరువులో బావిలో వెలసిన శ్రీ మత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయాలు...ఈ ఆలయాలలో అమ్మవారికి ప్రీతీ కరమైన రోజు శుక్రవారం ఆలయాలకు భక్తులు పోటెత్తారు.తెల్లవారుజామునే భక్తులు క్యూ లైన్లలో నిల్చొని శ్రీ పార్వతీ త్రిపురాంబ అమ్మవారిని శ్రీ మత్ బాల త్రిపుర సుందరీ దివి అమ్మ వార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు.సుదూర ప్రాంతాల సైతం నుండి భక్తులు ఆలయాలకు విచ్చేసి స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ చక్రం వద్ద దంపతులు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయాల ప్రధాన అర్చకులు దూపాటి పాలంక ప్రసాద్ శర్మ ,విశ్వ నారాయణ శాస్త్రిలు విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి పునః దర్శన ప్రాప్తి రస్తూ అంటూ దీవెనేలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయాల కార్యనిర్వహణాధికారి దొంతా అనిల్ కుమార్ ఆలయాల సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేశారు.

మానవత్వం చాటుకున్న టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం ఉష శ్రీ మే 22 :- యర్రగొండపాలెంలో దివ్యాంగునికి చేయుతనిచ్చిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ...యర్రగొండపాలెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం పట్టణానికి చెందిన అల్లూరి శివ నారాయణ అనే దివ్యంగుడు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి సహాయం చేయమని అడిగిన వెంటనే నేను ఉన్నాను అంటూ 58వేల రూపాయలు విలువ చేసే బ్యాటరీ వాహనాన్ని అందించి మంచి మనస్సు చాటుకున్నారు.ఈ సందర్భంగా అల్లూరి శివ నారాయణ బ్యాటరీ వాహనాన్ని అందించిన గూడూరి ఎరిక్షన్ బాబు కి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సత్కరించి సదా మీకు రుణపడి ఉంటాను అని తెలిపారు... ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం అక్షరాస్య సాధించడమే లక్ష్యం గా పని చేయాలి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

మార్కాపురం జిల్లా ఉష శ్రీ మే 22 :- మార్కాపురం జిల్లాలో నూరు శాతం అక్షరాస్య సాధించడమే లక్ష్యం గా పని చేయాలి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం మార్చి 2027 నాటికి జిల్లాలో 100% అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఉల్లాస్ అక్షర ఆంధ్ర జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత లో 70,957 నిరక్ష్య రాస్యులు ఉన్నారని ఉల్లాసరా ఆంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యులు గా తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 15 నుంచి 59 సంవత్సరాలు లోపు వారిని అక్షరాస్యులు గా తీర్చిదిద్దడమే మీ ముందున్న లక్ష్యమన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల లోపు అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేయబడిన కేంద్రాల్లో తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. ఉల్లాస అక్షర ఆంధ్ర కార్యక్రమం కింద 100 గంటలు పాఠ్యాంశాలు నేర్పించాలన్నారు. అదే విధంగా డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ నేర్పించాలన్నారు. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పయోజన విద్య నోడల్ అధికారి ప్రభాకర్, డిఆర్డిఏ పిడి నీలకంఠారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డ్రామా పీడి నిర్మలాదేవి, ఐసిడిఎస్ ఇన్చార్జి పీడీ పద్మావతి, డిపిఓ వెంకటేశ్వరరావు, డిఇఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27, 28 తేదీల్లో జరిగే వర్చువల్ మహానాడు ను విజయవంతం చేయండి

మార్కాపురం ఉష శ్రీ మే 22 :- మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 27, 28 వ తేదీలలో నియోజకవర్గంలో జరిగే వర్చువల్ మహానాడు కు సన్నహాల్లో భాగంగా క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతానికి భిన్నంగా ఈసారి అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా పొదుపు చర్యలలో భాగంగా నియోజకవర్గాల్లో వర్చువల్ మహానాడు ను దిగ్విజయం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ మహానాడు ప్రతి క్లస్టర్ లో నియోజకవర్గంలోని 11 క్లస్టర్లో 27 28 తేదీలలో విడివిడిగా నిర్వహించాలని దీని కొరకు ప్రతి క్లస్టర్లో టు వే కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈనెల 25వ తేదీ నుండి సుదర్శన క్రియ ద్వారా ఒక ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహిస్తున్న చేపడుతున్నామని దీని ద్వారా మనసు అదుపులో ఉంటుందని మానసికంగా కూడా చాలా బలవంతులుగా మారుతామని అన్నారు. దీనికి ప్రతి తెలుగుదేశం నాయకుడు, కార్యకర్తలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. దీనికోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జి లు, యూనిట్ ఇంచార్జ్ లు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్య పరిష్కార వేదికగా పనిచేయడమే ప్రజా దర్బార్

యర్రగొండపాలెం ఉష శ్రీ మే 22 :- యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు మండలాల్లోని తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం పార్టీ కార్యాలయం చేరుకొని గూడూరి ఎరిక్షన్ బాబు కి విన్నతి పత్ర రూపంలో అందజేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ మరియు విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఉత్పన్నం కాగా వాటిని చరవాణి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను సాధ్యమైన మేర వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు చెప్పడం జరిగింది. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజాసంక్షేమం అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ప్రజా నాయకుడి యొక్క దృక్పథాన్ని చూసి అర్జీదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత ఎన్నో నెలలుగా ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ శుక్రవారం కూడా నిర్వహించడం జరిగిందని ఇక్కడ ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం రావడం జరుగుతుందని వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికార యంత్రాంగంతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చేయాలని తెలపడం జరుగుతుందని తెలియజేస్తూ, ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ మరియు జలవనరుల శాఖకు సంబంధించి ఫిర్యాదులు రావడంతో వాటన్నిటిని కూడా కులంకషంగా చర్చించి న్యాయపరమైనటువంటి చర్యలు చేపట్టాలని నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎటువంటి సమస్య ఉన్నా కూడా ఏ శాఖలో సమస్య ఉత్పన్నమవుతుందో ఆ సమస్యకు సంబంధించి అధికారి కచ్చితంగా ప్రజలకు అండగా నిలబడి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్వర సమస్యల పరిష్కారమే నియోజకవర్గ స్థాయి పీ జీ ఆర్ ఎస్ ల లక్ష్యం.. జిల్లా కలెక్టర్ విజయ సునీత

మార్కాపురం ఉష శ్రీ మే 22 :- సత్వరం సమస్యలను పరిష్కరించడమే నియోజకవర్గస్థాయి పీజీ ఆర్ఎస్ ల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పట్టణంలోని మాధవి గ్రాండ్ ఇన్ లో శుక్రవారం నియోజకవర్గస్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమం లో ఆమె ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నెల రోజుల సమయంలోనే అర్జీల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయడం ద్వారా అర్జీలకు సరైన పరిష్కారం దొరుకుతుందన్నారు. ఆ దిశగా రెవిన్యూ అధికారులు ముందుకు పోవాలని ఆదేశించారు. ఒక మంచి లక్ష్యంతో చేపట్టిన నియోజకవర్గ స్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 71 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించి 40, ఇతర సమస్యలపై 31 అర్జీలు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఆర్డిఓ ప్రభాకర్, హౌసింగ్ పీడీ మోహన్ రావు, డి ఎల్ డి ఓ బాలు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి రూ. 1,00,001 విరాళం

ఘనంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

(ఉష శ్రీ - ఆత్రేయపురం) శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి శుక్రవారం హైదరాబాద్ హస్తినాపురం వాస్తవ్యులు జావ్వాది మదన్ మోహన్ సౌందర్య దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి రూ. 1,00,001/- విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీను చేతుల మీదుగా దాతల కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, వేద ఆశీర్వచనాలు అందించారు. భక్తి శ్రద్ధలతో కల్యాణ మహోత్సవం ఆలయ వసంత మండపంలో శ్రీ స్వామివారికి కల్యాణ మహోత్సవం, అష్టోత్తర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా, నయనానందకరంగా నిర్వహించారు. చందన సరూపుడైన ఆ వేంకటేశ్వరుని భక్తులు దర్శించుకుని పులకించిపోయారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు ప్రస్తుతం ఎండలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎండ తగలకుండా ఆలయ ప్రాంగణమంతటా నూతనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేసే పనులను అధికారులు పరిశీలిస్తున్నారు. దీనితో పాటు, పార్కింగ్ స్థలంలో భక్తుల వసతి కొరకు నిర్మించనున్న "శ్రీనివాసం బిల్డింగ్" వసతి గదుల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి పనులను, ఏర్పాట్లను ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ సూర్య చక్రధర్ రావు స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం అందుబాటులో ఉండాలని ఆలయ సిబ్బందిని వారు ఆదేశించారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను:ఎమ్మెల్యే బొలిశెట్టి

(ఉష శ్రీ-తాడేపల్లిగూడెం) ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరుపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఉద్యోగుల పనితీరుపై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఈ 15 రోజుల్లో ఉద్యోగుల పనితీరు పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల తీరు మారకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు సకాలంలో అందించవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందని అన్నారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గత సమావేశంలో చర్చించిన ప్రజాసమస్య ల పరిష్కారంలో ఎలాంటి ప్రగతి లేకుండా ఉద్యోగులు నిర్లిప్తంగా ఉండటం సరికాదని అన్నారు. తదుపరి సమీక్ష సమావేశానికి పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించి రావాలని అన్నారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులతో సమన్వయం చేసుకుని,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, ఎమ్మార్వో సునీల్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పుల్ల బాబి, అడపా ప్రసాద్, ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి, చాపల రమేష్, పసల కొండ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీదారులకు ఉచిత భోజన పంపిణీ.

పాడేరు ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ?అర్జీదారులకు ఉచిత భోజన పంపిణీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి,

(ఉష శ్రీ - పాడేరు) సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (×ఐటీడీఏ) పాడేరు, మరియు 'అన్న క్యాంటీన్' సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విశేషంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వారం జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)కు వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ సంయుక్తంగా ఉచిత భోజన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులు, పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా చూడటం, ఆకలి తీర్చడం బాధ్యతగా భావించి, కొంతమంది బయట భోజనం చేయలేక ఆకలితో తిరిగి వెళ్లే వారికి ఇదొక మంచి అవకాశం అని, అలాగె పి జి ఆర్ ఎస్ లో వారి సమస్యలను చెప్పుకున్నందుకు వచ్చిన అర్జీదారుల ప్రతి ఒక్కరికి ఈ భోజన సదుపాయం అందించడం జరిగిందన్నారు. ?ఐటీడీఏ పాడేరు విభాగం మరియు అన్న క్యాంటీన్ నిర్వాహకుల సంయుక్తశీగా నిర్వహించే ఈ ఉచిత భోజనం కార్యక్రమం పిజిఆర్ఎస్ అర్జీదారు అందించడంఎఎస్ట్రష్ట జరుగుతుందన్నారు. ?ప్రతి శు క్రవారం గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే అర్జీదారులందరికీ ఉచితంగా భోజన సదుపాయం కల్పించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ?ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో పాల్గొని మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించడం తమ బాధ్యతని, అందులో భాగంగానే ఈ ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సదుపాయాన్ని అర్జీదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం ఉచిత భోజనం చేస్తున్న ముంచింపు మండలానికి చెందిన భోజనం ఎలా ఉందని ఆరా తీశారు, అలాగే కొయ్యూరు మండలం, యూ సిడి పాలెం గ్రామం నుండి వచ్చునా బలరాముని కలెక్టర్ భోజనం సదుపాయం ఏలాగ ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ?ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో హేమలత, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబి కే పరిమిల,అన్ని శాఖల జిల్లా అధికారులు , అన్న క్యాంటీన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతికతతోనే పారదర్శక పాలన

- ప్రజల సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయం
- రియల్ టైమ్ గవర్నెన్స్ (RTGS) విధానంపై అధికారులకు దిశా నిర్దేశం
- సమిష్టి భాగస్వామ్యంతో విపత్తుల నివారణ, అవినీతి రహిత పాలన

ఉష శ్రీ -అమలాపురం, మే 22: ప్రభుత్వ పాలనలో అత్యా ధునిక సాంకేతికతను జోడించి, ప్రజల సమస్యల ను వెనువెంటనే (రియల్ టైమ్) పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం అమరావతి నుండి సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి కాటశీనేని భాస్కర్ వివిధ జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ విధానంపై నిర్వహించిన ఈ రాష్ట్ర స్థా యి వర్క్‌షాప్‌లో అధికారు లకు పలు కీలక సూచనలు చేశారు.?ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమా ర్ స్థానిక అధికారులతో సమావేశమై ప్రసంగించా రు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ?లైవ్ డెమోల ద్వారా అవగాహ న పెంపొందించుకొని? ¬ +హ సాఫ్ట్‌వేర్ డ్యాష్‌బోర్డ్‌ల ను ఆపరేట్ చేయాలన్నా రు క్షేత్రస్థాయి డేటాను ఎలా విశ్లేషించాలనే అంశాలపై అధికారులకు, సిబ్బందికి లైవ్ డెమోల ద్వారా స్పష్టమైన అవ గాహన కల్పించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.?విపత్తుల నిర్వహణలో సాంకేతికత పాత్ర గురించి వివరిస్తూ ?గతంలో తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించిన ప్పుడు ¬+హ సాంకేతిక తను సమర్థవంతంగా ఉపయోగించి ముందస్తు చర్యలు చేపట్టా మన్నారు తద్వారా భారీగా ప్రాణన ష్టాన్ని నివారించగలిగా మని కలెక్టర్ గుర్తుచేశారు.?అంతర-శాఖల సమన్వ యం - గ్రూప్ చర్చలు ద్వారా?పాలనలో ఎలాంటి సమన్వయ లోపాలకు తావులేకుండా అన్ని శాఖ లు సమిష్టి భాగస్వామ్యం తో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, వైద్య-ఆరోగ్య శాఖల మధ్య పరస్పర సమన్వ యాన్ని పెంపొందించు కోవడానికి ప్రత్యేక గ్రూప్ చర్చలు నిర్వ హించాల్సిం దిగా ఆదేశించారు.?ప్రజలకు చేరువగా పాలన సాగించేలా ¬+హ వర్క్‌షా ప్‌లు అనేవి కేవలం సాధారణ శిక్షణా తరగతులు మాత్రమే కావని, ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయ డానికి, పాలనలో తక్షణ స్పందనను అలవాటు చేయడానికి రూపొందించ బడ్డాయని కలెక్టర్ స్పష్టం చేశారు.?డేటా ఆధారిత పాలన క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఖచ్చి తమైన డేటాను నిరంతరం విశ్లేషిస్తూ, తద నుగుణంగా త్వరితగతిన పరిపాలనా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.?తక్షణ సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి వచ్చే అర్జీలను ఏరోజు కారోజు పరిశీలించి, ప్రత్యేక చొరవ తో త్వరితగతిన పరిష్కరిం చాలని సిబ్బందిని ఆదేశించారు.?అవినీతి రహిత లబ్ధిదారుల ఎంపిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక లోనూ, ప్రభుత్వ నిధుల వినియో గంలోనూ ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకంగా వ్యవహ రించేలా సిబ్బందిని సన్న ద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.?రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న ఈ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ విధానం వర్క్‌షాప్‌ల ప్రాధాన్యతపై జిల్లాలోని అన్ని స్థాయిల ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి సమగ్రమైన అవగా హన కల్పించేలా చర్యలు చేప ట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వివ రించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫ్రై డే.. మండపేట ఏ41.3..

- కొనసాగుతున్న వడగాల్పులు....
- రాత్రి పూట వేడి గాలి...
- ఉక్కపోత...
- జనం అలసట...

(ఉష శ్రీ- మండపేట) మండపేటలో శుక్రవారం ఎండ వేడి తీవ్రంగా ఉంది. మండపేట నియోజక వర్గం వ్యాప్తంగా 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా వడగాల్పులు తీవ్రంగా విచాయి. ముఖ్యంగా మధ్యాహ్నం 1 గంటల నుంచి 3 గంటల వరకు వడ గాల్పులు విచాయి. రాత్రి సమయం లో చల్లగా ఉంటుందనుకుంటే పొరపాటే. రాత్రి సమయాల్లో సైతం వేడి గాలులు, లేకుంటే భరించలేని ఉక్కపోత ఉంటుంది. ఏ సి ల వాడకం విపరీతంగా పెరిగింది. ఈ ఏడాది వేసవి లో రికార్డు స్థాయి లో విద్యుత్ వియోగం జరిగినట్టు ట్రాన్స్ కో అధికారులు వెల్లడిస్తున్నారు. ఏసీ, కూలర్ లు ఉన్న వారి పరిస్థితి కొంచెం నయం. పేద మధ్యతరగతి ప్రజలు మాత్రం నరకం చూస్తున్నారు. ఫ్యాన్ లు తిరుగుతున్న ఒకటే వేడి గాలి వీస్తుంది. సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత ఇబ్బంది పెడుతుంది. చిన్నారులు వృద్ధులు అపసోపాలు పడుతున్నారు.మండపేట పట్టణం అంతా సీసీ రోడ్ లు ఉండటం, ఉన్న ఒకటి రెండు వృక్షాలు నిర్దాక్షిణ్యంగా నరికేయడం తో నీడ ఇచ్చే చెట్లు కరువయ్యాయి. దీంతో వేడి రేగుతుంది. భూదేవి అగ్గి మీద గుగ్గిలం అవుతుంది. విపరీతమైన చమట వల్ల చిన్నారులు, యువత అందరూ త్వరగా అలసిపోతున్నారు. శీతల పానీయాలు సేవించి సేద తీరుతూ ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా అంతట పరిస్థితి ఇదే విధంగా ఉంది. వాతావరణ శాఖ శనివారం తూర్పు గోదావరి జిల్లా ను ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. జిల్లా స్థాయి లో చూస్తే శుక్రవారం మండపేట 7వ స్థానం లో ఉంది. అత్యధిక ఉష్ణోగ్రత గోపాలపురం 43.0 డిగ్రీలు నమోదు అయింది. కొవ్వూరు 42.8, కొరుకొండ, రాజమహేంద్రవరం 42.2 ఉండ్రాజవరంపెరవలి 42.1, నల్లజర్ల 41.6 తర్వాత మండపేట 41.3 ఉంది. తీవ్రమైన వేడి కేటగిరీలోకి వస్తుంది. జిల్లా మొత్తం చాలా వేడిగా ఉంది.అత్యధిక ఉష్ణోగ్రత: గోపాలపురం 43.0 డిగ్రీలు, అత్యల్ప ఉష్ణోగ్రత గోకవరం - 37.2 నమోదు అయింది. 42దాటిన మండలాలు కొరుకొండ, రాజమహేంద్రవరం అర్బన్, రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, ఉండ్రాజవరం, పెరవలి ఉన్నాయి. జిల్లా లో 22 మండలాల్లో 20 మండలాల్లో 40 లేదా అంతకంటే ఎక్కువ నమోదైంది. సీతానగరం 38.4 తో కొంచెం తక్కువగా ఉన్నా, అది కూడా వడగాల్పు పరిధిలోకే వస్తుంది.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN